# పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

● కలెక్టర్ హనుమంతు కే జెండగే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లును పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సెక్టార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సెక్టార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్టార్ల వారీగా పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీ పిన్ సాకెట్ల ఏర్పాటు, ఫాన్స్, టాయ్లెట్స్, ఫర్నీచర్, టెంట్ ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ స్టేషన్లలో నంబర్, నియోజకవర్గం నంబర్ సూచిస్తూ పెయింటింగ్ వేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు

చౌటుప్పల్‌రూరల్,నవంబర్ 6 : మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి బీజేపీ నాయకుడు రామస్వామి యశ్వంత్‌రెడ్డి సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్ గులాబీకండువా కప్పి బీఆర్ఎస్‌లో ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు మస్తాన్‌బాబు, రైతు బంధు సమితి అఅధ్యక్షుడు లింగస్వామి, సుంకరి సత్యనారాయణ, మహంకాళి, పృథ్వీ పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్ : మల్కాపురానికి చెందిన బీజేపీ నాయకుడు రామస్వామి యశ్వంత్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్‌గౌడ్

# కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దు

**కర్ణాటకలో నమ్మి గెలిపిస్తే కటిక చీకట్లోకి నెట్టిండ్రు**

- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- కార్యకర్తలు కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- బీబీనగర్ మండలంలో ఎన్నికల ప్రచారం



రహీంఖాన్‌గూడెంలో ప్రచారంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 6 : కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని మహదేవ్‌పూర్, రాఘవాపురం, రుద్రవెల్లి, లక్ష్మీదేవిగూడెం, బ్రాహ్మణపల్లి, రామునిగుండ్ల తండా, భట్టుగూడెం, చిన్నరావులపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బీబీనగర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తానని హామీ ఇచ్చారని, బీబీనగర్‌కు మెట్రో వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. 5 గంటల కరెంటు కావాలంటే కాంగ్రెస్‌కు.. 24 గంటలు కరెంట్ కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను నమ్మి గెలిపిస్తే రైతులను కటిక చీకట్లోకి నెట్టివేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తూ రైతులను హక్కున చేర్చుకున్నారని గుర్తు చేశారు. మరోసారి అవకాశం ఇస్తే మరిన్ని పథకాలు తీసుకువస్తారని తెలిపారు. మ్యానిఫెస్టోను తప్పక అమలు చేస్తారన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి భవిష్యత్‌ను నాశనం చేసుకోవాదని సూచించారు. అనంతరం ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన గొల్లగూడెం సర్పంచ్ రమేశ్‌యాదవ్‌తో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ మధునాయక్, రావి పహాడ్ సర్పంచ్ ఆవుర్ల పద్మాశ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుర్ల రమేశ్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పలు గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణితా పింగళ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.



రుద్రవెల్లి గ్రామంలో రోడ్‌షోకు హాజరైన ప్రజలు

## మూడో రోజు 8 నామినేషన్లు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి మూడవ రోజు సోమవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి నీల నర్సింహ అలెన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫోమ్స్ పార్టీ తరపున ఒక సెట్టు, ఇండిపెండెంట్‌గా మరో సెట్టు వేయగా, నల్ల నరేందర్ ధర్మ సమాజ్ పార్టీ తరపున, పంజాల సురేశ్ ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి పెంట రమేశ్ బహుజన్‌ముక్తి పార్టీ, వాయిల శ్రీనివాస్ రెడ్డి స్వతంత్ర్య అభ్యర్థి, గుజ్జు రాంచంద్రారెడ్డి స్వతంత్ర అభ్యర్థి, లూచ శివకుమార్ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తరపున నామినేషన్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 15 నామినేషన్లు దాఖలయ్యాయి.




బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్క రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులు

## ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ గెలుపు కోసం పాదయాత్ర

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్క రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నాగిరెడ్డి పల్లి నుంచి యాదగిరిగుట్టకు పాదయాత్ర చేపట్టారు. గ్రామాల మీదుగా కొనసాగిన పాదయాత్రకు ప్రజలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవితారాఘవేందర్‌రెడ్డి, సిరివేణికుంట సర్పంచ్ పడాల అనితావెంకటేశ్, పైళ్ల సత్యనారాయణరెడ్డి, చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన బీఆర్ఎస్ ప్రచార జోరు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని బస్వాపురంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి, నందనంలో ఎమ్మెల్యే కుమార్తె మన్వితారెడ్డి ప్రచారాలు నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మదర్ డెయిరీ డెరెక్టర్ కస్తూరి పాండు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్ రెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ర్యాకల శ్రీనివాస్, చందుపట్ల రాజేశ్వర్‌రావు, నల్లమాసు రమేశ్‌గౌడ్, మట్ట ధనుంజనేయులు, దుర్గపతి చంద్రమ్మ, సర్పంచులు కస్తూరి మంజులాశ్రీశైలం, కడమంచి ప్రభాకర్ పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్ : బస్వాపురంలో ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి



నందనంలో ఎన్నికల ప్రచారం సమయంలో హోటల్‌లో టీ పెడుతున్న పైళ్ల మన్వితారెడ్డి

వలిగొండ : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. వలిగొండతో పాటు మండలంలోని టేకులసోమారం, ఎం.తుర్కపల్లిలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సోలిపురం సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ చేగూరి భారతమ్మాగోపాల్, చేగూరి జంగయ్య, ఐటిపాముల ప్రభాకర్, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి, శ్రీనివాస్, ఐయిటిపాముల సత్యనారాయణ, శ్రీరాముల నాగరాజు, వెంకటేశం, మల్లేశం, శేఖర్‌రెడ్డి, శ్రీరాములు, తిరుమలేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, జిల్లా నాయకులు తడక రమేశ్, చింతకింది కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, బందారపు లక్ష్మణ్, మల్లేశంగౌడ్, సీత శ్రవణ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మిశ్రీనివాస్



భూదాన్‌పోచంపల్లిలో : పెద్దగూడెంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి



వలిగొండ : టేకులసోమారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు